క్లుప్తంగా

కల్లుకుంటలో పర్యటించిన డీఎస్పీ



వివరాలు తెలుసుకుంటున్న డీఎస్పీ హుసేన్‌పీరా

రొద్దం: మండల పరిధిలోని కల్లుకుంటలో పెనుకొండ డీఎస్పీ హుసేన్‌పీరా గురువారం సాయంత్రం పర్యటించారు. ఇటీవల వినాయక నిమజ్జనం సందర్భంగా గ్రామంలో ఘర్షణ జరిగింది. ఇరువర్గాల వారు దాడులు చేసుకున్న విషయం తెలిసిందే. ఈక్రమంలో డీఎస్పీ గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. గొడవలకు పాల్పడకుండా శాంతియుతంగా ఉండాలన్నారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని గ్రామస్తులకు సూచించారు.

పాఠశాలలో సదుపాయాల కల్పనకు హామీ



మొక్కలునాటుతున్న కంపెనీ ప్రతినిధులు

పెనుకొండ రూరల్: కియా అనుబంధ పరిశ్రమ అయిన హుండై కంపెనీ ఎండీ జైమాన్ కిమ్, ప్రతినిధులు గురువారం మండలంలోని గుట్టూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులు రూ.35లక్షలతో కిచెన్ షెడ్డు, సేఫ్టీ గ్రిల్, సోలార్ ప్లాంట్, డయాస్ నిర్మాణానికి హామీ ఇచ్చారని హెచ్ఎం నాగార్జునుడు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపవిద్యాధికారి రంగస్వామి, జెడ్పీటీసీ శ్రీరాములు, సర్పంచ్ నాగరత్నమ్మ, ఎంపీటీసీ నిర్మల, స్కూల్ కమిటీ చైర్మన్ నజీర్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో హెచ్ఎం, పీడీ తదితరులు

పరిగి: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపి శాసనకోట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలకు ఎంపికయ్యారు. ఖోఖో విభాగంలో స్పందన, 400 మీటర్ల పరుగు పందెంలో వర్ష, డిస్క్ త్రోబాల్‌లో హర్షిణి మొదటి స్థానాలను సాధించారు. జావలిన్ త్రోబాల్‌లో శరణ్య మూడవ స్థానంలో, వంద మీటర్ల పరుగు పందెంలో స్నేహ రెండవ స్థానంలో రాణించినట్లు ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్‌మూర్తి, ఫిజికల్ డైరెక్టర్ లోకేశ్వరీ తెలిపారు. గురువారం స్థానిక పాఠశాలలో విజేతలను అభినందించారు.

నేడు వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులతో సమావేశం

రొద్దం: 'వై ఏపీ నీడ్స్ జగన్' అంశంపై మండల కేంద్రంలోని వెలుగు కార్యాయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు సన్నాహక సమావేశం జరగనుందని ఎంపీపీ చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఎమ్మెల్యే శంకరనారాయణ హాజరవుతారని, వైఎస్సార్‌సీపీ నాయకులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొనాలని కోరారు.

గుండెపోటుతో సెక్యూరిటీ గార్డు మృతి



కూర్చున్న చోటనే మృతి చెందిన రామాంజి

హిందూపురం: హిందూపురం తూమకుంట పారిశ్రామికవాడలోని మెగా స్టీల్ కంపెనీలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డు రామాంజి (50) గుండెపోటుతో మృతిచెందాడు. గురువారం విధులు నిర్వహిస్తున్న అతను కుర్చీలో కుప్పకూలిపోయాడు. సిబ్బంది గమనించి ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

ఎస్‌ఐ బాధ్యతల స్వీకరణ



చిలమత్తూరు: మండల నూతన ఎస్‌ఐగా నియమితులైన కె.గంగాధర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఎస్‌ఐ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణకు కృషి చేస్తానని, కర్ణాటక మద్యం అక్రమ రవాణా, పేకాట వంటి జూదాలను అరికట్టడంపై దృష్టి సారించనున్నట్టు తెలిపారు.

జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజలకు రక్ష





హొట్టేబెట్టలో పౌష్టికాహార స్టాల్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, తూముకుంటలో కంటిపరీక్షలు చేయిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టిఎన్.దీపిక, లేపాక్షి: వైద్య పరీక్షల కోసం భారీగా వచ్చిన ప్రజలు

- మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక

రొళ్ల: రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ఇంటి వద్దకే వైద్య సేవలు అందజేస్తోందని ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు తిప్పేస్వామి పేర్కొన్నారు. మండల పరిధిలోని హొట్టేబెట్ట ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' వైద్య శిబిరంలో ఆయన పాల్గొన్నారు. స్వయంగా రోగులకు బీపీ, షుగర్ చెక్ చేశారు. మోకాళ్లు, నడుం నొప్పులున్నవారికి, కంటి దోషం ఉన్నవారికి వైద్య చికిత్సలు అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ'జగనన్న ఆరోగ్య సురక్ష' క్యాంపుల ద్వారా ఉచితంగా అందించే ఆరోగ్య సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. అనంతరం వైద్యులు సౌందర్య, వెంగళరావు, ప్రణీత్ రెడ్డి తదితరుల ఆద్వర్యంలో 296 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు అందించారు. వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఎం మంజువాణి, నోడల్ ఆఫీసర్ జమీనా పర్యవేక్షించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు మోతిరాంనాయక్, మార్కెట్ యార్డు డైరెక్టర్ శ్రీనివాస్, జేసీఎస్ కన్వీనర్ నాగేంద్ర, సచివాలయ కన్వీనర్ ఆంజినేయులు, తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ క్రిష్ణప్ప, పీహెచ్ఎన్ సుధారాణి, సీడీపీఓ నాగమల్లేశ్వరి పాల్గొన్నారు.

హిందూపురం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి రక్ష అని వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. గురువారం తూముకుంట పంచాయతీ ప్రభుత్వ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్ ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి కార్యక్రమం చేపట్టలేదన్నారు. ప్రజలు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అనంతరం వైఎస్సార్ కంటి వెలుగు పథకం ద్వారా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఎంపీడీవో నరేంద్ర, సర్పంచ్ రత్నమ్మ, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని, సర్పంచ్ దేవరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంత రెడ్డి, మండల కన్వీనర్ సంతేబిదనూరు రాము, శ్రీరాంరెడ్డి, పట్టణ ఏ బ్లాక్ కన్వీనర్ సాధిక్, జేసీఎస్ కన్వీనర్ గిరి, నాయకులు దేవరాజ్, తిమ్మప్ప, బాలు, రామంజి, నరసింహులు, దాదు, హయత్ బాషా, మంజునాథ్, అబూబకర్ పాల్గొన్నారు.

రొద్దం: కలిపి గ్రామంలో డాక్టర్లు జగదీశ్‌బాబు, సోమశేఖర్‌రెడ్డి రోగులకు వైద్య పరీక్షలు చేశారు. వృద్ధులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఎంపీపీ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పరిగి: మండలంలోని కొడిగెనహళ్లి-3 సచివాలయ పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి ఉచితంగా వైద్యపరీక్షలను నిర్వహించి, అవసరమైన మందులను, మాత్రలను అందజేశారు. ఎంపీపీ సవితప్రభాకర్, స్పెషలాఫీసర్ ప్రసాద్‌రావు, మెడికల్ ఆఫీసర్లు స్వరూపరెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: సీ కొడిగేపల్లి పాఠశాలలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం కార్యక్రమం జరిగింది. డాక్టర్లు మాధుర్య, భార్గవి రోగులకు వైద్యచికిత్సలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

పెనుకొండ రూరల్: కురుబవాండ్లపల్లిలో నిర్వహించిన వైద్య శిబిరంలో 300 మందికి వైద్యసేవలు అందించినట్లు డాక్టర్ నాగరాజునాయక్ తెలిపారు. స్పెషల్ ఆఫీసర్ పద్మావతి పాల్గొన్నారు.

అమరాపురం: మండలంలోని వలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్యులు జయకుమార్, మనోహర్ నాయక్, అంబరీష్, వందన, మురళీకృష్ణ, లక్ష్మీ తదితరులు వైద్య సేవలు అందజేశారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

లేపాక్షి: కంచిసముద్రంలోని వివేకానంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో సమన్వయకర్త టీఎన్.దీపిక పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరూ జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవలు పొందాలని సూచించారు. అనంతరం వైద్యులు 568 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. వృద్ధులకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ క్రిష్ణయ్య, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ బాబు, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి, ఎంపీటీసీ ఆదినారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, సర్పంచ్ ఆదినారాయణ పాల్గొన్నారు.

చిలమత్తూరు: సోమఘట్ట ఆర్బీకే వద్ద నిర్వహించిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో టీఎస్ దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ఎంపీపీ పురుషోత్తమరెడ్డి, ఎంపీడీఓ నరేష్ కృష్ణ, సర్పంచ్ రత్నమ్మ, ఎంపీటీసీలు సానె శిల్ప, రాఘవేంద్రరెడ్డి, వై.జగన్మోహన్‌రెడ్డి, ఆదినారాయణ, సింగిల్‌విండో చైర్మన్లు హనుమంతరెడ్డి, అమరనాథ్, మండల కన్వీనర్ సానె ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ నాయకలు రాజారెడ్డి, నాగరాజు, సదాశివరెడ్డి, బాబునాయక్, జనార్దన్‌రెడ్డి, బీసీ సెల్ రమేష్, రవీంద్రరెడ్డి,షాకీర్ పాల్గొన్నారు.

గుడిబండ: మోరుబాగిలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేశారు.

సోమందేపల్లి: సోమందేపల్లిలో వైద్యుడు నరేష్ రోగులకు వైద్య పరీక్షలు జరిపి మందులు అందజేశారు.

అగళి: మండల పరిధిలోని ఆర్‌జీ పల్లిలో డాక్టర్లు గాయిత్రి, శివానంద్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.



అగళి:ఆర్‌జీ పల్లిలో నిర్వహించిన శిబిరంలో పాల్గొన్న వైద్యులు



మడకశిర రూరల్: కొడిగేహళ్లిలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యురాలు



రొద్దం: కలిపిలో వృద్ధులకు కళ్లద్దాల పంపిణీ



మందులు తీసుకుంటున్న రోగులు



కురుబవాండ్లపల్లిలో వైద్య పరీక్షలు



కురుబవాండ్లపల్లిలో పేర్ల నమోదు దృశ్యం



అమరాపురం:కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్



అమరాపురం:రోగిని పరీక్షిస్తున్న వైద్యుడు

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా శ్రమించాలి

- సంక్షేమం,అభివృద్ధిపై ఇంటింటా ప్రచారం చేయండి
- ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఎమ్మెల్యే తిప్పేస్వామి కోరారు. నూతనంగా ఎంపికైన మడకశిర మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు పుట్టకామప్పకు గురువారం స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో నాయకులు, కార్యకర్తలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని రాష్ట్ర బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్రతో కలిసి కేక్ కట్ చేశారు. పుట్టకామప్పతోపాటు మడకశిర మండల నూతన వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడిగా మరోసారి ఎంపికైన రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్నాయని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని కోరారు. వైఎస్ జగన్ మరోసారి సీఎం కావాలంటే కార్యకర్తలు కష్టపడి చేయాలనికోరారు. పుట్టకామప్ప నాయకత్వంలో మున్సిపాలిటీ పరిధిలో పార్టీ మరింత బలపడుతుందని తెలిపారు.



కేక్‌కట్‌చేస్తున్న ఎమ్మెల్యే తిప్పేస్వామి, బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర



నూతన అధ్యక్షులు పుట్టకామప్ప, రామిరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

బీసీల గౌరవాన్ని పెంచిన వైఎస్ జగన్

బోయ కార్పొరేషన్ చైర్మన్ పొగాకు రామచంద్ర మాట్లాడుతూ మడకశిర మున్సిపాలిటీ వైఎస్సార్‌సీపీ అధ్యక్ష పదవిని బోయ సామాజిక వర్గానికి చెందిన పుట్టకామప్పకు ఇవ్వడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. బోయ కులస్తులందరూ వైఎస్ జగన్‌కు అండగా ఉండాలని కోరారు. పుట్టకామప్ప మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకం ఉంచి పార్టీ పెద్దలు ఈపదవిని కట్టబెట్టారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీ సరోజమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, అమరాపురం ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీ క్రిష్ణమూర్తి, కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజగౌడ్, జేసీఎస్ కన్వీనర్లు ఈశ్వర్, నాగేంద్రయాదవ్, శ్రీనివాసరెడ్డి, స్థానిక నాయకులు సత్య నారాయణరెడ్డి, జమ్మానిపల్లి మూర్తి, జయరాజ్, మంజునాథ్, నాగభూషణ్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకట లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ బజ్జప్ప, కౌన్సిలర్లు నాగేంద్ర, అన్సర్, విక్రమ్, రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

అన్ని రంగాల్లో రాష్ట్రం ముందంజ



మాట్లాడుతున్న సమన్వకర్త టిఎన్. దీపిక



హాజరైన వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు,

- టీడీపీ పాలన, జగనన్న పాలనలో వ్యత్యాసాన్ని ప్రజలకు వివరించండి
- జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేయండి
- 'వై ఏపీ నీడ్స్ జగన్' సన్నాహక సదస్సులో వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం: సీఎం వైఎస్ జగనన్న ఎంతో ముందుచూపుతో వ్యవహరించడంతో నాలుగున్నర సంవత్సరాల్లో రాష్ట్రం వైద్య, విద్య, వ్యవసాయ, పారిశ్రామిక తదితర రంగాల్లో ముందంజలో నిలిచిందని హిందూపురం నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్.దీపిక అన్నారు. 'వై ఏపీ నీడ్స్ జగన్' అంశంపై స్థానిక ఆర్‌కె ఫంక్షన్ హాల్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము అధ్యక్షతన గురువారం హిందూపురం మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ కార్యకర్తలు, గృహసారథులు, వలంటీర్లకు సన్నాహక సమావేశం నిర్వహించారు. సమన్వయకర్త దీపిక మాట్లాడుతూ రెండేళ్లు కోవిడ్ విపత్కర పరిస్థితులు, ఏడాది స్థానిక ఎన్నికలు ఇలా ఎన్నిక అడ్డంకులు ఎదురైనా సీఎం జగనన్న ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేశారన్నారు. విద్య, వైద్య ఆరోగ్య పారిశ్రామికాభివృద్ధి రంగాలు, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఏపీ దేశంలోనే మొదటిస్థానంలో నిలిచిందన్నారు. టీడీపీ పాలనలో పింఛన్ల కోసం నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదన్నారు. నేడు జగనన్న పాలనలో ఇంటివద్దకే అన్ని పథకాలు అందుతున్నాయన్నారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ప్రతినియోజకవర్గంలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా చర్యలు తీసుకున్నారన్నారు. టీడీపీ పాలకులు నవ్యంధ్రప్రదేశ్ పేరిట దోపిడీ, అమరావతి పేరిట భూకుంభకోణాలకు పాల్పడ్డారన్నారు. దీంతో రాష్ట్రం అభివృద్ధిలో 20ఏళ్ల వెనక్కు వెళ్లిపోయిందన్నారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘనీ, మాజీ సమన్వయకర్త కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచులు ఉపేంద్రరెడ్డి, అశ్వర్థనారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఆనంద్‌రెడ్డి, ఆదెప్ప, దేవరాజు, రమేష్, ఎంపీటీసీలు ధనుంజయరెడ్డి, ఏకశప్ప, రామకృష్ణారెడ్డి, కవితమ్మ, మండలనాయకులు శ్రీరాంరెడ్డి, బసిరెడ్డి, ఇలియాజ్, సోమశేఖర్‌రెడ్డి, మంజునాథ్ పాల్గొన్నారు.

కుటుంబ సభ్యుల నిరాదరణ

- పొరుగు రాష్ట్రంలో వృద్ధుడి భిక్షాటన
- అక్కున చేర్చుకున్న హెల్ప్ సొసైటీ
- అనంతపురంలోని వృద్ధాశ్రమానికి తరలింపు

పావగడ: కుటుంబ సభ్యుల ఆదరణ లేక భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్న 70 ఏళ్ల వృద్ధుడిని స్థానిక హెల్ప్ సొసైటీ పదాధికారులు అక్కున చేర్చుకొని వృద్ధాశ్రమానికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. అనంతపురం జిల్లా కేంద్రంలోని కమలానగర్‌కు చెందిన ఆదినారాయణప్పకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. భార్య మృతి చెందిన తర్వాత ఆదినారాయణప్పను కుటుంబ సభ్యులు పట్టించుకోలేదు. పిల్లలను పోషించి పెద్ద చేసి వారిని ఓ ఇంటివారిని చేసిన తనను విస్మరించడంతో తీవ్ర ఆవేదనకు గురైన ఆయన 8 నెలల క్రితం ఇల్లు వదలి పావగడకు చేరుకున్నాడు. పట్టణంలో భిక్షాటన చేస్తూ బస్టాండులోనే తలదాచుకునేవాడు. స్థానిక హెల్ప్ సొసైటీ అధ్యక్షుడు మానంశశి కిరణ్, సంస్థ పదాధికారులు ఆదినారాయణప్ప దుస్థితిని గమనించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం అతన్ని ఒప్పించి అనంతపురం కాట్నేకాలువ వద్ద ఉన్న కృష్ణారెడ్డి వృద్ధాశ్రమానికి గురువారం తరలించారు. వృద్ధుడిని ఆశ్రమానికి తరలించడంలో ఫుట్‌పాత్ వ్యాపారుల సంఘం మహిళా అధ్యక్షురాలు శశికళ చొరవ చూపింది.



వృద్ధుడు ఆదినారాయణప్ప(కుడినుంచి రెండో వ్యక్తి)తో హెల్ప్ సొసైటీ పదాధికారులు

బెంగళూరు వెళ్లి పింఛన్ అందజేత



బెంగళూరులో పింఛన్ అందజేస్తున్న వలంటీర్ రాజు

చిలమత్తూరు: మండల కేంద్రానికి చెందిన వార్డు వలంటీర్ రాజు మానవత్వం చాటుకున్నాడు. మండల కేంద్రానికి చెందిన నారాయణరెడ్డి బెంగళూరులోని ఆస్పత్రిలో కాళ్లకు చికిత్స చేయించుకున్నాడు. పింఛన్ తీసుకునే పరిస్థితి లేకపోవడంతో వలంటీర్ రాజు గురువారం సొంత ఖర్చులతో బెంగళూరు వెళ్లి లబ్ధిదారుడికి పింఛన్ మొత్తం అందజేశాడు. ఇంత దూరం వచ్చి పింఛన్ అందజేసిన వలంటీర్‌కు నారాయణరెడ్డి కృతజ్ఞతలు తెలిపాడు.

వ్యక్తికి పాముకాటు

పెనుకొండ రూరల్: మండలంలోని గుట్టూరు గ్రామంలో ఓ వ్యక్తి పాము కాటుకు గురయ్యాడు. గ్రామానికి చెందిన సురేష్ బాబు ఎప్పటిమాదిరిగా బుధవారం రాత్రి తన ఇంటి ముందు మంచంపై నిద్రపోయాడు. గురువారం ఉదయం నిద్ర లేచి కాలు కిందపెట్టగానే అక్కడే ఉన్న పాము కాటు వేసింది. అతన్ని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు.

నేడు 'వై ఏపీ నీడ్స్ జగన్' సమావేశాలు

రొళ్ల: స్థానిక లక్ష్మీనరసింహస్వామి కమ్యూనిటీ భవనం ఆవరణలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు తిప్పేస్వామి ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' అంశంపై సన్నాహక సమావేశం జరగనుంది. పార్టీ మండల అధ్యక్షుడు కె.నరసింహారెడ్డి తెలిపారు. అన్ని పంచాయతీల వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

సోమందేపల్లి: మండల కేంద్రమైన సోమందేపల్లిలోని లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మంటపంలో శుక్రవారం వైఎస్సార్‌సీపీ కార్యకర్తల సమావేశం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మాజీ కన్వీనర్ వెంకటరత్నం తెలిపారు. ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ హాజరవుతారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలన్నారు.

కర్ణాటక పోలీసుల అదుపులో యువకుడు

పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని ఇస్లాపురం గ్రామానికి చెందిన ఓ యువకుడిని కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ వర్గాల ద్వారా సమాచారం తెలియవచ్చింది. బాగేపల్లి ప్రాంతంలో చోరీకి గురైన బైక్‌ను సదరు యువకుడు కొనుగోలు చేసినట్లు అందిన సమాచారంతో అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.

రసాభాసగా సమావేశం

పావగడ: తాలూకాలోని రాజవంతి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం అధ్యక్షుడు రాజప్ప అధ్యక్షత నిర్వహించిన సాధారణ సమావేశం రసాభాసగా మారింది. 13, 14వ ఆర్థిక యోజనలకు సంబంధించి వివరాలు వెల్లడించాలని సభ్యులు పార్వతమ్మ, మహేశ్, మంజునాథ్, శివణ్ణ,రామచంద్రనాయక్, సంజీవమ్మ, సుబ్బరాయప్ప డిమాండ్ చేశారు. దీంతో పీడీఓ సరైన సమాధానం ఇవ్వలేకపోయారని సమావేశం అనంతరం సభ్యుల మీడియాకు తెలిపారు.

గుడిసెల తొలగింపు

చిలమత్తూరు: మండలంలోని 44 వ నెంబరు జాతీయ రహదారి పక్కన కొడికొండ చెక్‌పోస్ట్ సమీపంలో సీపీఎం ఆధ్వర్యంలో కొందరు ఏర్పాటు చేసిన గుడిసెలను పోలీసులు గురువారం తొలగించారు. ఇంటి పట్టాలు ఇచ్చేందుకు సమయం కావాలని అధికారులు కోరినా సీపీఎం నాయకులు ససేమిరా అనడంతో పోలీసులు గుడిసెలు తొలగించారు.

సంక్షిప్త సమాచారం

కూలీలందరికీ ఉపాధి పనులు

గుడిబండ: కూలీలందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఎంపీడీఓ రామారావు సూచించారు. గురువారం ఆయన తన కార్యాలయంలో ఉపాధి హామీ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. ప్రతి గ్రామంలోనూ ఉపాధి పనులు కల్పించి కూలీలు వలసలు వెళ్లకుండా చూడాలన్నారు. ఏపీఓ భార్గవి, ఈసీ లక్ష్మానాయక్ పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

హిందూపురం టౌన్: ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యమని అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ అన్నారు. స్థానిక అర్బన్ బ్యాంకును గురువారం ఆయన తనిఖీ చేశారు. బ్యాంకు లావాదేవీలపై చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలకు, కొనుగోలుకు, చిరు వ్యాపారులకు రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఈవో విజయభాస్కర్, డైరెక్టర్లు చంద్రశేఖర్, సుంకర రమేష్, వెంకటాద్రి, మనీ పాల్గొన్నారు.

నేడు శ్రీరామరెడ్డి జయంతి

మడకశిర రూరల్: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఎంపీ, దివంగత శ్రీరామరెడ్డి జయంతి వేడుకలను మండల పరిధిలోని నీలకంఠాపురంలో ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి తెలిపారు. ముఖ్య అతిథులుగా కర్ణాటకలోని తుమకూరు జిల్లా ఎస్పీ కేవీ అశోక్, తుమకూరు సిటీ మున్సిపల్ కమిషనర్ బీవీ అశ్విజ పాల్గొంటారని తెలిపారు.

పశువైద్యులను నియమించండి

అమరాపురం: మడకశిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో ఖాళీగా ఉన్న పశు వైద్యాధికారుల పోస్టులను భర్తీ చేయాలని అమరాపురం, రొళ్ల జెడ్పీటీసీ సభ్యులు స్వారక్క, అనంతరాజు విజ్ఞప్తి చేశారు. గురువారం జెడ్పీ సమావేశ మందిరంలో జెడ్పీ సీఈఓ కేతన్‌గార్గ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

వేతన బకాయిలు చెల్లించండి

పెనుకొండ: మూడు నెలల వేతన బకాయిలు చెల్లించాలని ఎస్ఎస్ఏకు చెందిన ఉద్యోగులు కోరారు. గురువారం ఎమ్మార్సీ వద్దకు చేరుకొని తాము పడుతున్న ఇబ్బందులను అధికారులకు వివరించారు.